## క్లుప్తంగా

### ఆలయ నిర్మాణానికి భూమిపూజ


కార్యక్రమంలో పాల్గొన్న చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర, వేణుగోపాలనాయుడు

బొబ్బిలి: మండలంలోని పిరిడి గ్రామంలో శ్రీలక్ష్మీగణపతి ఆలయ నిర్మాణానికి చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శంబంగి వేణుగోపాల నాయుడులు సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బొత్స కాశినాయుడు, సర్పంచ్ తుట్ట వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### రక్తదానం.. ప్రాణదానం


రక్తదానం చేస్తున్న దాతలు

రాజాం సిటీ: రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని నైరెడ్ డైరెక్టర్ ఎం.రాజేష్ అన్నారు. సోమవారం స్థానిక నైరెడ్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా బ్లడ్‌బ్యాంకుల్లో నిల్వలు పెంచేందుకు నైరెడ్ శిక్షణార్థులచే శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతీ బ్యాచ్ నుంచి యువకులతో రక్తదానం చేయిస్తూ సరికొత్త సంప్రదాయానికి నాంది పలికామన్నారు. రక్తదానంపై ఉన్న అపోహలు వీడాలన్నారు. మొత్తం 35 యూనిట్ల రక్తం సేకరించినట్లు రెడ్‌క్రాస్ సభ్యులు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్‌లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం సి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### 28న సివిల్స్ పరీక్షలపై అవగాహన సదస్సు

రాజాం సిటీ: స్థానిక పాలకొండ రోడ్డులోని ఓ కల్యాణ మండపంలో ఈ నెల 28వ తేదీన సివిల్ సర్వీసెస్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని లోలుగు సుశీల మెమోరియల్ ఫౌండేషన్ అధినేత లోలుగు మదన్ ఓ ప్రకటనలో సోమవారం వెల్లడించారు. ఫౌండేషన్ స్థాపించి, ఏడాది పూర్తికావస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమానికి సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్, వివిధ రంగాల్లోని ప్రముఖులు హాజరుకానున్నారన్నారు. మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణ, మెరిట్ సాధించే పేద బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేయడం లక్ష్యంగా ఫౌండేషన్ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా 8 మంది మెరిట్ విద్యార్థులకు ఢిల్లీలోని నెక్స్ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ అందించామన్నారు.

### తలే రాజేష్ నామినేషన్‌కు తరలిరండి

వంగర: వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ నామినేషన్ కార్యక్రమానికి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, మండల జేసీఎస్ కన్వీనర్ కిమిడి ఉమామహేశ్వరరావు కోరారు. ఇదే విషయమై విలేకరులతో సోమవారం మాట్లాడిన ఆయన ఈ నెల 24వ తేదీన జరిగే నామినేషన్‌కు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ శ్రేణులు హాజరై, అభ్యర్థి బలాన్ని చాటాలన్నారు.

### ముగ్గురికి తీవ్రగాయాలు


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

బొబ్బిలి: మండలంలోని జగన్నాథపురం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. గాయాలపాలైన వారిలో పార్వతీపురం మన్యం జిల్లా, సీతానగరం మండలంలోని పెదంకలాం గ్రామానికి చెందిన మరిశర్ల గణేష్, గొర్లి నారాయణలతో పాటు బొబ్బిలికి చెందిన బంటు నారాయణ ఉన్నారు. ఏఎస్‌ఐ జి.భాస్కరరావు తెలిపిన వివరాలిలా.. వారంతా బొబ్బిలి మండల కేంద్రంలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బేబీ నాయన నిర్వహించిన ర్యాలీలో పాల్గొని, బైక్‌పై పెదంకలాం వెళ్తుండగా, గ్యాస్ ట్యాంకర్ ఢీకొనడంతో దుర్ఘటన జరిగిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, బొబ్బిలి సీహెచ్‌సీకి క్షతగాత్రులను తరలించడం జరిగిందన్నారు.

### నేడు పుస్తకాల పంపిణీ

విజయనగరం టౌన్: ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం 10 గంటల నుంచి గురజాడ స్వగృహంలో పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు సహజ సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సీఎం జగన్‌తోనే రాష్ట్రానికి మరింత మేలు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు


బొబ్బిలి 22వ వార్డులో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రానికి, రాష్ట్రంలోని ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. స్థానిక పట్టణంలోని 22వ వార్డులో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయనకు ఆ వార్డు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వార్డు పరిధిలోని పోలవానివలస, ఐటీఐ కాలనీ, జగనన్న కాలనీల్లోని ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించారు. రాష్ట్రంలోని అన్నిప్రాంతాలు, అన్నివర్గాల ప్రజలు బాగుండాలన్నదే సీఎం జగనన్న తపన అని, దీనికోసం ఆయన పాలనలో అనేకానేక సంస్కరణలు తీసుకువచ్చి, ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు ప్రభుత్వ సేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ఆయనదేనన్నారు. ప్రతీ గ్రామంలో ప్రజల మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రతీ వర్గంలోని ప్రజలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో ఏ ఒక్క పథకం కావాలన్నా, అభివృద్ధి పని జరగాలన్నా, ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఉండేదన్నారు. అప్పటి టీడీపీ పాలనకు ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. ప్రస్తుతం అమలులోని పథకాల్లో ఇప్పటివరకు ఏ ఒక్క పథకంలోనూ ఇంతవరకు అవినీతి జరిగిందన్న దాఖలాలు లేవని, ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. మనకు ఇంత మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలవాలని మళ్లీ వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, ఎంపీగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ శంబంగి శ్రీకాంత్, మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు, ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు తూముల రామసుధీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటి గోపాలరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ తెంటు పార్వతి తదితరులు పాల్గొన్నారు.


రామభద్రపురం: గొల్లపేటలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగికి స్వాగతం పలుకుతున్న మహిళలు

**వైఎస్సార్ సీపీకి పట్టంకట్టండి..**

రామభద్రపురం: మనకు మంచి చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మరోసారి పట్టంకట్టాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు కోరారు. మండలంలోని కరిందొరవలస, జోగిందొరవలస, గొల్లపేట, అప్పలరాజుపేట, ఎస్.సీతారాంపురం, మిర్తివలస గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు సాదరస్వాగతం పలికారు. మహిళలు విజయోస్తు అంటూ ఆయన నుదుటన తిలకం దిద్ది, హారతులిస్తూ ఘనంగా స్వాగతించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఈ ఐదేళ్లలో సీఎం జగనన్న ప్రజలకు చేసిన మేలును వివరించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, గెలిపించాలని కోరారు. ఎన్నికల వేళ టీడీపీ కూటమి నేతలు చెప్పే మాయమాటలు నమ్మి, మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మణనాయుడు, పాల సొసైటీ అధ్యక్షుడు చొక్కాపు రామకృష్ణ, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, గొల్లపేట సర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ శిష్టు గౌరునాయుడు, మండల యూత్ అధ్యక్షుడు పత్తిగుళ్ల ఏక్‌నాథ్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు


పార్టీలో చేరిన వారితో రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్

రాజాం: ఎన్నికల వేళ ఇతర పార్టీల నుంచి అధికార వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. మండలంలోని అంతకాపల్లి పంచాయతీ, మొగిలివలసకు చెందిన 50 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో సోమవారం చేరారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీ మాజీ ఎంపీటీసీ లెంక మురళీనాయుడు, టీడీపీ కార్యకర్తలైన లెంక శ్రీనివాసనాయుడు, ఆదిత్యనాయుడు, ఆల్తి జనార్దనరావు, లెంక అప్పలనాయుడు, పెదలెంక ప్రసాదరావు, యండమూరి నర్సింహులు, పెదలంక చిరంజీవి, గురవాన లక్ష్మణరావు, మజ్జి అక్కలనాయుడు, డబ్బాడ చిరంజీవి, లెంక సత్యంనాయుడు, పండూరి తవుడు, సొనాయిల బుల్లిబాబు, లెంక రాజు, లెంక విష్ణులతో పాటు మరో 43 కుటుంబాల వారు ఉన్నారు. వీరందరికీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని వారిని కోరారు. స్పందించిన వారు.. తామంతా టీడీపీ విధానాలు నచ్చకపోవడంతోనే వైఎస్సార్ సీపీలో చేరామని, మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వాకముల్ల చిన్నంనాయుడు, ఎంపీటీసీ సభ్యులు బొరోతు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

### వినతిపత్రం అందజేత


వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నేత సురేష్

బాడంగి: మండలంలోని పాల్తేరు గ్రామపంచాయతీ కార్యదర్శి భవానిపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నేత ఎ.సురేష్ డిమాండ్ చేశారు. ఇదే విషయమై ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి సోమవారం చేరుకుని, ఎంపీడీవో ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఐదు నెలల పాటు ఆమె విధులకు గైర్హాజరయ్యారని, దీంతో భీమవరం పంచాయతీ కార్యదర్శి మహేశ్వరరావుకు అదనపు బాధ్యతలు అప్పగించారన్నారు. ఇప్పుడు మళ్లీ ఆమెను విధుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ఆమె విధులకు డుమ్మా కొట్టిన విషయాన్ని ఈవోపీఆర్‌డీ, ఎంపీడీవోలకు గతంలో ఫిర్యాదులు చేయగా, మెమోలు జారీచేశామన్నారన్నారు. ఆమె ఎందుకు విధులకు రావడం లేదో కనీసం ఫోన్‌లో ఎటువంటి సమాచారం ఇవ్వని ఆమెను మళ్లీ ఉద్యోగంలో ఎలా చేరనిచ్చారన్నారు. స్పందించిన ఎంపీడీవో.. ఆరోగ్యం బాగాలేకపోవడంతోనే విధులకు రాలేకపోయినట్లు ఆమె తెలిపారని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కూడా ఇస్తానని ఆమె చెప్పడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధుల్లోకి ఆమెను చేర్చుకున్నామన్నారు.

## వైఎస్సార్ సీపీని గెలిపించండి


బాడంగి: గొల్లాదిలో ఎమ్మెల్యే శంబంగి తరఫున ప్రచారం చేస్తున్న జిల్లా జేసీఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్

ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో వైఎస్సార్ సీపీ నేతలు ప్రచారంలో జోరు పెంచారు. సోమవారం జరిగిన ప్రచారంలో ఇంటింటికీ వెళ్లిన ప్రజాప్రతినిధులు ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గ్రామగ్రామాన ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండడం విశేషం. – సాక్షి నెట్‌వర్క్


తెర్లాం: గంగన్నపాడులో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న వైఎస్సార్ సీపీ మండల నాయకులు


తెర్లాం: డి.గదబవలసలో వైఎస్సార్ సీపీ నేతల ఎన్నికల ప్రచారం


రేగిడి: గదబపేటలో ఎన్నికల ప్రచారంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


వంగర: శ్రీహరిపురంలో ఇంటింటికీ వెళ్లి, ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని చెబుతున్న పార్టీ మండల కన్వీనర్ సుదర్శనరావు, తదితరులు

## కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామా


రామభద్రపురం: ఈవోపీఆర్‌డీకి రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు


వంగర: మద్దువలసలో సచివాలయ సిబ్బందికి రాజీనామా పత్రాలు సమర్పిస్తున్న వలంటీర్లు

రామభద్రపురం: మండలంలో వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. మండలంలో 29 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఈవోపీఆర్‌డీ వెంకటరమణకు సోమవారం అందజేశారు. రాజీనామా చేసిన వారిలో జన్నివలసకు చెందిన తొమ్మిది మంది, సోంపురానికి చెందిన ముగ్గురు, తారాపురానికి చెందిన 12 మంది, దుప్పలపూడికి చెందిన ఐదుగురు ఉన్నారు. మండలంలో 294 మంది వలంటీర్లు ఉండగా, ఇప్పటివరకు 176 మంది వలంటీర్లు రాజీనామా పత్రాలు అందజేసినట్లు ఈవోపీఆర్‌డీ తెలిపారు.

వంగర: మండలంలోని మద్దువలస గ్రామ వలంటీర్లు సోమవారం రాజీనామా చేసి, సచివాలయ ఉద్యోగులకు తమ రాజీనామ పత్రాలు సమర్పించారు.

## 25న వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

విజయనగరం టౌన్: పట్టణంలోని టీటీడీ కల్యాణ మంటపంలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయ 15వ వార్షికోత్సవం ఈ నెల 25న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ ధర్మకర్త నారాయణం శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి స్వామివారికి అభిషేకాలు, సుదర్శన హోమం, పూర్ణాహుతి.. సాయంత్రం 5.30 గంటలకు స్వామి వారి వార్షిక కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులందరూ స్వామివారిని దర్శించి, తరించాలని కోరారు.

## 'పది' ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటారు. సోమవారం విడుదలైన ఫలితాల్లో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. అత్యుత్తమ మార్కులు సాధించి, మండల, జిల్లా టాపర్లుగా నిలిచారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలను అభినందించారు. – సాక్షి నెట్‌వర్క్


వంగర: 585 మార్కులు సాధించిన వంగర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని యామినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు


రాజాం సిటీ: సీహెచ్ నవ్యశ్రీ (585 మార్కులు), పొగిరి ప్రభుత్వ పాఠశాల


బొబ్బిలి: శ్రీకీర్తి (585 మార్కులు), నారసింహునిపేట ప్రభుత్వ పాఠశాల


బాడంగి: ఎం.జైగణేష్, (585 మార్కులు), బాడంగి ప్రభుత్వ పాఠశాల


సంతకవిటి: కె.నందిని (584 మార్కులు), మామిడిపల్లి ప్రభుత్వ పాఠశాల


రేగిడి కె.దీపిక (581 మార్కులు), ఏవీపురం ప్రభుత్వ పాఠశాల


రామభద్రపురం: సీహెచ్ శ్యామ్‌శ్రీ (580 మార్కులు), కొట్టక్కి ప్రభుత్వ పాఠశాల


బాడంగి: ఎం.శివ (578 మార్కులు), బాడంగి ప్రభుత్వ పాఠశాల


రాజాం సిటీ: ఎ.శంకరరావు (578 మార్కులు), రాజాం ప్రభుత్వ పాఠశాల


రాజాం: కె.శివ (577 మార్కులు), కంచరాం ప్రభుత్వ పాఠశాల


రామభద్రపురం: పి.జ్యోత్స్న (577 మార్కులు), రొంపల్లి ప్రభుత్వ పాఠశాల


వంగర: ఆర్.శివ (576 మార్కులు), వంగర ప్రభుత్వ పాఠశాల


రేగిడి: జి.నవ్య (576 మార్కులు), ఖండ్యాం ప్రభుత్వ పాఠశాల


తెర్లాం: పి.యామిని (576 మార్కులు) పెరుమాళి ఆదర్శ పాఠశాల


తెర్లాం: బి.జగదీష్ (575 మార్కులు) నందబలగ ప్రభుత్వ పాఠశాల


వంగర: పి.సంజన (572 మార్కులు), మద్దువలస గురుకుల పాఠశాల

### నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి


డాక్టర్ తలే రాజేష్

రాజాం: పట్టణంలో ఈ నెల 24వ తేదీన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నానని, ఈ కార్యక్రమానికి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని డాక్టర్ తలే రాజేష్ కోరారు. ఇదే విషయమై స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించి, మాట్లాడారు. బుధవారం ఉదయం 10 గంటలకే అందరూ రాజాం చేరుకోవాలని, 11 గంటలులోగా ఒక సభ నిర్వహించుకుని, పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ఆలయంలో పూజల అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని, నామినేషన్ వేయడం జరుగుతుందన్నారు. పార్టీ విజయాన్ని తలపించేలా ఈ నామినేషన్ కార్యక్రమం ఉండాలన్నారు.

### శ్వేతాచలపతి స్కూల్ సత్తా


విద్యార్థిని కీర్తనను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్ జార్జ్

బొబ్బిలి: పదో తరగతి ఫలితాల్లో స్థానిక శ్వేతాచలపతి ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 47 మంది విద్యార్థులకు గాను 47 మంది ఉత్తీర్ణులు కాగా, 39 మందికి 500 పైబడి మార్కులు వచ్చాయి. వీరిలో కాకి కీర్తన అనే విద్యార్థినికి 589 మార్కులు రాగా ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్ జార్జ్ ఆ విద్యార్థినిని అభినందించారు.